క్లుప్తంగా

ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత



ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న శ్రీధర్

కంచరపాలెం : జ్ఞానాపురంలోని 125 ముస్లిం కుటుంబాలకు 41వ వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కోడిగుడ్ల శ్రీధర్ శనివారం సొంత నిధులతో ఖర్జూరం, గోధుమ పిండి, నెయ్యి, పంచదార, కిస్‌మిస్, కాజూ, సేమియాతో కూడిన రంజాన్ తోఫా అందజేశారు. ఇక్కడ మసీదు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. షేక్ రసూల్, జిలాని, షేక్ రహమద్, షేక్ ఖాదర్‌వల్లీ, షేక్ మదీనావల్లీ, ఇషాక్, అన్వర్, పార్టీ కన్వీనర్లు ఆనంద్, దేవి, ఈశ్వరి, కల్యాణి, మణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన



తులసీదళార్చనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో, అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. సహస్ర తులసీదళార్చనలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500, త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొనే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలకు అవగాహన

అల్లిపురం : చట్టంలోని నిబంధనలకు లోబడి తమ కార్యకలాపాలు నిర్వహించాలని ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ. రవిశంకర్ సూచించారు. శనివారం ఆయన ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకునే ముందు వారి వ్యక్తిగత ప్రొఫైల్ పూర్తిగా తెలుసుకోవాలన్నారు. సెక్యూరిటీ గార్డులకు 18 నుంచి 65 సంవత్సరాల లోపు వయసు ఉండాలన్నారు. అన్ని ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు పోలీస్ శాఖతో సమన్వయం చెందుతూ, పోలీసు శాఖలో భాగస్వాములు కావాలని తెలిపారు.

గాయపడ్డ మత్స్యకారులకు పరామర్శ



చికిత్స పొందుతున్న మత్స్యకారులను పరామర్శిస్తున్న విజయచందర్

మహారాణిపేట : బోటు ప్రమాదంలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మత్స్యకారులను ఆంధ్రప్రదేశ్ మత్స్యకార వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్ శనివారం పరామర్శించారు. సముద్రంలో వేట కొనసాగిస్తుండగా బోటులో ఇంజిన్ పేలిపోవడంతో పలువురు మత్స్యకారులు గాయపడిన సంగతి తెలిసిందే. అందులో 9 మందిని కేజీహెచ్‌లో చికిత్స కోసం చేర్పించారు. గాయపడ్డ మత్స్యకారుల పరిస్థితిని విజయచందర్ అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపుతా

- ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- 37వ వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం



వాసుపల్లికి హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న రెల్లివీధి మహిళలు



37వ వార్డులో వాసుపల్లిని ఆశీర్వదిస్తున్న మహిళ

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ఎన్నికల ప్రచారానికి 37వ వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వార్డులో రెండో రోజు శనివారం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, వార్డు నాయకుడు నొల్లు పోతుస్వామితో కలిసి వాసుపల్లి ప్రచారం చేశారు. బీచ్‌రోడ్డు కొత్త అగ్రహారం కాలనీ నుంచి ప్రారంభమైన ప్రచారం భజనకోవెల, ఆశిపాపవీధి, రెల్లివీధి, జబ్బర్‌తోట, పెయిందొరపేట, గాంధీబొమ్మ వరకు సాగింది. ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ రెండు ఓట్లలో ఒకటి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి, రెండోది ఎమ్మెల్యేగా తనకు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పైపుల అప్పారావును కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నామన్నారు. 37వ వార్డుకి కనెక్టింగ్ రోడ్డు గల 30వ వార్డులో రెల్లి కులస్తులు నివశించే ప్రాంతానికి కేవలం 6 అడుగుల రోడ్డు ఉన్న దానిని 20 అడుగుల రోడ్డు వేయించామన్నారు. 37వ వార్డులో సుమారు రూ.10 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జగనన్న ప్రభుత్వంలో జరిగాయన్నారు. ఇక్కడి పేద వాళ్లకు గృహాలు మంజూరు చేశామన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా మిగిలి ఉన్న సమస్యలను శాశ్వత పరిష్కరిస్తామన్నారు. ప్రముఖ సర్వే టైమ్స్ నౌ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 23 ఎంపీ సీట్లు దక్కించుకుంటుందని తెలిపిందన్నారు. 175 నియోజకవర్గాల్లో అఖండ మెజార్టీతో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, మరో 20 ఏళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. ప్రచారంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదనరావు, పార్టీ నాయకులు ధన, గనగళ్ల రామరాజు, డేవిడ్‌రాజు, కాసారపు వాసు, అశోక్‌కుమార్, ఏసు, వెంకటలక్ష్మి, చింతపల్లి పోతురాజు, ఆదిలక్ష్మి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



వాసుపల్లి ప్రచారంలో పాల్గొన్న కోలా గురువులు, ద్రోణంరాజు శ్రీవత్సవ్, మధుసూదనరావు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మత్స్యకారులకు వాసుపల్లి భరోసా



మత్స్యకారులను పరామర్శిస్తున్న వాసుపల్లి, శ్రీవత్సవ్

మహారాణిపేట : సముద్రంలో వేట సమయంలో బోటు ఇంజిన్ పేలడంతో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న మత్స్యకారులను ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పరామర్శించారు. శనివారం దక్షిణ ఎన్నికల పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్‌తో కలిసి కేజీహెచ్‌కు వెళ్లారు. ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితుల కుటుంబ సభ్యులకు వసతి, నాణ్యమైన భోజనం తానే అందిస్తానన్నారు. ప్రభుత్వం తరఫున ఆదుకునేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రమాదంలో 50 శాతం కాలిన వారు క్షేమంగా ఉన్నప్పటికీ, 80 శాతం కాలిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మత్స్యకార నాయకుడు పులి రాజు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో వీడ్కోలు వేడుకలు



విజేతలతో ముఖ్య అతిథి డాక్టర్ చేకూరి రమామణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ

కంచరపాలెం : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో శనివారం వీడ్కోలు వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ నేతృత్వంలో ఉత్సాహంగా జరిగాయి. ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థినులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థిని, సీనియర్ గైనకాలజిస్ట్, రోషిని ఫెర్టిలిటీ సెంటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ చేకూరి రమామణి హాజరై మాట్లాడారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను అలరించాయి. మిస్ సెయింట్ జోసెఫ్ పోటీల్లో సమీనా, నవ్య మోనికా, ద్యుతి, ఈక్షితానాయుడు, రాజసులోచన విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో డాక్టర్ ఇ. హరిణి, సిస్టర్ జైన్ పావని, పవన్, ప్రమీల, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, పీఆర్‌వో డాక్టర్ పి.కె.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ ఆధ్వర్యంలో హెల్త్ మేళా



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు

మహారాణిపేట : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రా మెడికల్ కాలేజీలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం సింహాచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో హెల్త్ మేళా నిర్వహించింది. శిబిరాన్ని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బుచ్చిరాజు ప్రారంభించారు. 300 మందికి పైగా రోగులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఆరోగ్య పరీక్షలు, పోషకాహార మార్గ దర్శకత్వం, కౌమార ఆరోగ్య విద్య, నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్, ఆరోగ్య ప్రమోషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఏఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజేంద్ర ప్రసాద్, యోగ శిక్షకుడు డాక్టర్ ఎస్‌ఏవీఎస్‌కే రవికుమార్, ప్రొఫెసర్లు డాక్టర్ ఎ.కృష్ణవేణి, డాక్టర్ రాధాకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు శిబిరాన్ని నిర్వహించారు. ఏఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మన్మథరావు, 80 మంది వైద్యులు, వైద్య విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

బలమైన ఆయుధం ఓటు

జగదాంబ : ప్రజాస్వామ్యంలో అతి బలమైన ఆయుధం ఓటు అని దక్షిణ నియోజకవర్గం స్వీప్ నోడల్ అధికారి పీవీవీడీ ప్రసాదరావు అన్నారు. శనివారం భూపేష్‌నగర్, కొబ్బరితోట ప్రాంతాల్లో నీ ఓటు నీ భవిష్యత్ అనే కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న 38వ వార్డుకు చెందిన 16 కుటుంబాల ప్రజలు



వైఎస్సార్‌సీపీలో చేరిన పలు పార్టీల నాయకులు



పార్టీలో చేరిన కొత్త అగ్రహారం కాలనీ స్కీం బిల్డింగ్ స్థానికులు



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న డ్రై ఫిష్ గంగపుత్రుల సొసైటీ సభ్యులు

సీతమ్మధార : జీవీఎంసీ 27వ వార్డు శ్రీనగర్ చాకలి గెడ్డకు చెందిన పలు పార్టీల నాయకులు వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. 27వ వార్డు పార్టీ పరిశీలకులు కె.వాసు, డి.త్రినాథ్, కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వాసుపల్లికి పెరుగుతున్న మద్దతు..

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు డ్రై ఫిష్ గంగపుత్రుల సొసైటీ మద్దతుగా నిలిచింది. శనివారం సొసైటీ సభ్యులు వాసుపల్లిని కలిసి సత్కరించి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వాసుపల్లి రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు అప్పారావు, శివ, రమణ తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లి గెలుపే లక్ష్యం..

వాసుపల్లికి ఆంధ్రప్రదేశ్ ఫిషర్‌మెన్ సంఘం మద్దతు తెలిపింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లిపల్లి ఎల్లాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, రామానంద్, సంఘం ప్రతినిధులు ఉమ్మడి ఎల్లారావు, కె. ధనరాజు, పేర్ల ధనలక్ష్మి, మైలపల్లి రాము, ఆర్జాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

దక్షిణలో బాక్సింగ్ రింగ్ ఏర్పాటు చేస్తాం..

బాక్సింగ్ క్రీడాకారులు కోరుకునే విధంగా మళ్లీ వచ్చే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కచ్చితంగా దక్షిణ నియోజకవర్గంలో బాక్సింగ్ రింగ్ ఏర్పాటు చేస్తామని వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. న్యూ కిడ్ బాక్సింగ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు వాసుపల్లిని శనివారం కలిసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, కార్యదర్శి నాగల సతీష్‌కుమార్, సలహాదారుడు ఎస్. వెంకటరమణ పాల్గొన్నారు.

వాసుపల్లికి 38వ వార్డు స్థానికుల మద్దతు..

మా గూళ్లు చెదిరిపోకుండా కాపాడిన వాసుపల్లి గణేష్‌కుమార్‌కి ఓటేసి గెలిపించుకుని రుణం తీర్చుకుంటామని 38వ వార్డు రామాలయం స్థానికులు తెలిపారు. వాసుపల్లి గెలుపే లక్ష్యంగా తమ 16 కుటుంబాలు మద్దతు తెలియజేస్తున్నామని అమ్మాజీ, ఎం. శ్రీను, గోగుల లక్ష్మి, కాసారపు దానమ్మ, హసీనా, ఎ. లక్ష్మి, చింతపల్లి భారతి, నరసమ్మ తెలిపారు.

37వ వార్డు నుంచి 100 మంది చేరిక..

నియోజకవర్గ పరిధి 37వ వార్డు కొత్త అగ్రహారం కాలనీ స్కీం బిల్డింగ్ స్థానికులు సుమారు వంద మంది కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ నేతృత్వంలో వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గనగళ్ల రామరాజు, కొవ్వూరి శరత్, కోనాడ మంగా, కండిపల్లి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

35వ వార్డు నుంచి 150 మంది..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డుకు చెందిన 150 మంది వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. శనివారం ఆశీలమెట్ట కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సీతారాములు, శిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు 150 మంది పార్టీలో చేరారు. వార్డు నాయకులు ఆదివిష్ణు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన, టీడీపీ కార్యకర్తలు

అల్లిపురం : నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి ఆధ్వర్యంలో 33వ వార్డుకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు 60 మంది వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. తాము వాసుపల్లి విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు. బాల నారాయణమ్మ, రొంగలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన 35వ వార్డు ప్రజలు



జనసేన, టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి



వాసుపల్లికి మద్దతు ప్రకటిస్తున్న అల్లిపల్లి ఎల్లాజీ



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు

ఉత్సాహంగా వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం



ప్రచారం చేస్తున్న బోర విజయలక్ష్మి



మహిళలకి బొట్టు పెట్టి ప్రచారం చేస్తున్న యల్లంకి చిన్నమ్మలు



పచ్చిరిపల్లి రాము ఆధ్వర్యంలో మిరపకాయలవీధిలో..

అల్లిపురం : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించాలని ప్రచారం చేశారు.

బోర విజయలక్ష్మి ఆధ్వర్యంలో..

నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి, బల్లిగిరి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆడారి వెంకట మహేష్ ఆధ్వర్యంలో బంగారమ్మ మెట్ట, గొల్లవీధి, నారాయణవీధి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో హేమ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యల్లంకి చిన్నమ్మలు ఆధ్వర్యంలో..

33వ వార్డు మాజీ మహిళా అధ్యక్షురాలు యల్లంకి చిన్నమ్మలు ఆధ్వర్యంలో ఎంపీగా ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించాలని ప్రచారం చేశారు. అలాగే పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రామారావు, ఎం.రమేష్ ఆధ్వర్యంలో మిరపకాయలవీధి తదితర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు.

మహిళలకు మెహంది..

ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో 33వ వార్డు వెంకటేశ్వరమెట్టపై మహిళలకు మెహందీ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు రమణారెడ్డి, బొడ్డేటి ప్రసాద్, బోదిలపాటి ఉమామహేశ్వరరావు, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించుకోవాలన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే మరింత సంక్షేమం అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మర ప్రచారం..

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 31వ వార్డులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ శనివారం వార్డులో విస్తృత ప్రచారం గావించారు. వార్డు పరిధి ఉమెన్స్ కళాశాల ఆర్‌టీ క్లబ్, లలితానగర్, చాకలిపేట, సీఎంఆర్ పరిధి తదితర ప్రాంతాల్లో ప్రచారం సాగింది. పల్లా శ్రీను, కొండా భవానీ, శ్రీను, పిలక మోహన్, కుమార్, శ్రీదేవి, రమ, దుర్గ, సుందరం, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

36వ వార్డులో..

జీవీఎంసీ 36వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ గురువారం రంగిరీజువీధి, శాలీల దిబ్బ తదితర ప్రాంతాల్లో పర్యటించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. చిరువ్యాపారుల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

జీవీఎంసీ 29వ వార్డు పరిధి పలు ప్రాంతాల్లో మండల అధ్యక్షుడు పీతల వాసు నాల్గో రోజు ముమ్మరంగా ప్రచారం చేశారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలంటూ ఓటు అభ్యర్థించారు.

నీలాపు లక్ష్మీ ఆధ్వర్యంలో..

వాసుపల్లికి మద్దతుగా కన్నయ్యపేట, గ్రీన్‌పార్క్ హోటల్ ఏరియా తదితర ప్రాంతాల్లో మహిళా నాయకురాలు నీలాపు లక్ష్మీ విస్తృత ప్రచారం చేపట్టారు. ఉండమ్మ బొట్టు పెడతా.. అంటూ గడప గడపకు వెళ్లి బొట్టు పెట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.



వెంకటేశ్వరమెట్టపై మెహంది కార్యక్రమంలో పాల్గొన్న కర్రి నీలకంఠం తదితరులు



36వ వార్డులో వ్యాపారులకు కరపత్రాలు అందజేస్తున్న మేరీజోన్స్



ప్రచారం చేస్తున్న నీలాపు లక్ష్మీ



లక్ష్మీనగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కనకరెడ్డి



29వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు పీతల వాసు

ఏఎంసీలో న్యూరో విజన్-2024



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ బుచ్చిరాజు

మహారాణిపేట : ఆంధ్రా మెడికల్ కాలేజీ, కేజీహెచ్ సంయుక్త ఆధ్వర్యంలో న్యూరో విజన్-2024 కార్యక్రమం జరిగింది. 22వ న్యూరాలజీ ద్వైవార్షిక కార్యక్రమాన్ని ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బుచ్చిరాజు జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. నాడీ సంబంధ రుగ్మతలకు సంబంధించిన వైద్య ప్రక్రియల కోసం వివరించారు. అక్టోబర్‌లో ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. అశోక్‌కుమార్, ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ ప్రెసిడెంట్ డాక్టర్ దేబాశిష్ చౌదరి, కార్యదర్శి డాక్టర్ మీనాక్షి సుందరం, న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్. గోపి తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో చెత్త కనిపిస్తే చర్యలు



కార్మికులకు సూచనలు ఇస్తున్న జెడ్సీ ప్రసాదరావు

జగదాంబ : వీధుల్లో చెత్త కనిపిస్తే చర్యలు తప్పవని జీవీఎంసీ జోన్-4 కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు అన్నారు. శనివారం అంగడిదిబ్బ వీధిలో చెత్త చూసిన ఆయన సిబ్బందితో ఎత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు సంక్రమించవని అన్నారు. క్లాప్ వాహనాలు రాని చోట సిబ్బంది చెత్త ఎత్తి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటాం



శిబిరంలో పాల్గొన్న కలాసీలు

సీతమ్మధార : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కానీయబోమని ముఠా కలాసీ యూనియన్ నాయకుడు ఎం.సుబ్బారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న దీక్షలు 1084వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు గణేష్, ఎల్లాజీ, శ్రీనివాస్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ పేషెంట్‌కు పింఛన్ అందజేత



గిరీష్‌కు పింఛన్ అందజేస్తున్న కిరణ్‌కుమార్

అల్లిపురం : గౌరీవీధికి చెందిన గిరీష్ అనే వ్యక్తి కేర్ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న గౌరీవీధి సచివాలయం అడ్మిన్ పీవీ కిరణ్ కుమార్, కార్యదర్శి జాన్‌బాబు శనివారం కేర్ ఆస్పత్రికి వెళ్లి అతనికి రూ. 10 వేలు పింఛన్ అందజేశారు. గిరీష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.